జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి
గురువారం 5-2-2026 పేజీలు : 11




కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 4( ప్రజాజ్యోతి)

# ఇక సమరమే

- ఉమ్మడి కరీంనగర్‌లో బీజేపీ దూకుడు - బండి సంజయ్ ప్రచారంతో అభ్యర్థుల్లో పెరిగిన ఉత్సాహం

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సమరం తారాస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ఉద్ధృతం చేసినప్పటికీ, ప్రస్తుతం రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది మాత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దూకుడు వ్యూహమేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా కరీంనగర్ కేంద్రంగా బీజేపీ ప్రచార జోరు రోజురోజుకూ పెరుగుతోంది.ఈ ఎన్నికల్లో బండి సంజయ్ స్పష్టమైన టార్గెట్‌తో ముందుకెళ్తున్నారు.కరీంనగర్, సిరిసిల్ల వేములవాడ జమ్మికుంట పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం పై మాటల యుద్ధం చేస్తూనే కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రజలకు, వివరిస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి ని వివరిస్తున్నారు. మున్సిపాలిటీలను బీజేపీ ఖాతాలో వేసుకోవడమే లక్ష్యంగా వివిధ ప్రాంతాల్లో తన ప్రచార శైలిని మార్చుతున్నారు. ప్రతి పట్టణంలో స్థానిక సమస్యలు, ప్రజల అసంతృప్తిని ఆధారంగా ..

మిగతా 10లో..







## నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే..

- మొన్నటి వరకు5వేలుపార్టీ ఫండ్ కూడా ఇచ్చాను
- జగిత్యాల అభివృద్దే నా ఆరాటం
- అందుకే కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తున్న
- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్

9 లో..

## ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

పటిష్ట బందోబస్తును కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి సమీక్షించిన సీపీ గౌష్ ఆలం

5 లో..



# 15వ వార్డులో కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం

**చేతి గుర్తుకు ఓటేసి గెలిపించండి: గాదాస్ మంజుల రవీందర్**



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో 15వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గాదాస్ మంజుల--రవీందర్ బుధవారం వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చేతి గుర్తుకు ఓటేసి ఆశీర్వదించాలని ఓటర్లను కోరారు.అవకాశం ఇస్తే అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేస్తూ వార్డును సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీర్వాదం, సహకారంతో 15వ వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేస్తానని తెలిపారు.గతంలో రెండు సార్లు ఓడిపోయినప్పటికీ ప్రజల మధ్యనే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నానని ఆమె తెలిపారు. ఈసారి ప్రజల మద్దతుతో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆదరించండి అభివృద్ధి చేసి చూపిస్తా

**కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి**

**కాంగ్రెస్ 6 వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయికిరణ్**



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల్లో ఆరవ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ ఆరవ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి భాకం సాయికిరణ్ స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరుతూ బుధవారం ఆరవ వార్డులో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా భాకం సాయికిరణ్ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని, మౌలిక వసతుల అభివృద్ధి, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారంతో పాటు కాలనీని సమగ్రంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల ఆదరణతో గెలుపొందిదితే ఆరవ వార్డును ఉత్తమ వార్డుగా తీర్చిదిద్దుతానన్నారు.ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దుగ్యాల సంతోష్ రావు మాట్లాడుతూ.. యువకుడిగా, విద్యావంతుడిగా ప్రజాసేవ చేయాలన్న సంకల్పంతో ముందుకు వస్తున్న భాకం సాయికిరణ్‌కు అవకాశం ఇవ్వాలని కోరారు. చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు.ఇంటింటా ప్రచారంలో మహిళలు, వృద్ధులు, యువతను కలిసి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో న్యాతరి దేవేందర్, ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి హేమన్ రాజు, ఆరేపల్లి సోహన్ రాజు, కోట సమ్మయ్య, కోట శ్రీనివాస్, న్యాతరి దుర్గయ్య, ఒగుల రాజేందర్, గాదె సంపత్ రెడ్డి, కప్పల ప్రవీణ్, న్యాతరి శంకర్, కల్వల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అందరికీ సమాన అవకాశాల కల్పన

**ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం కార్యక్రమాల నిర్వహణ**




**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి - 04 (ప్రజాజ్యోతి):** అందరికీ సమాన అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పేర్కొన్నారు. తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం, ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో పలు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తుందని వివరించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు నిబంధనలకు అనుగుణంగా తమ కార్యాలయంలోని అటెండర్ నుంచి అన్ని స్థాయిల అధికారులకు సమాన అవకాశాలు కల్పించాలని, అన్ని వర్గాల పేద, బడుగు బలహీన వర్గాల వారికి ప్రభుత్వ ఫలాలు అందించాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లలో చదివే అవకాశం వచ్చిన విద్యార్థులు మంచిగా అభ్యసించి, ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఉన్నత ఉద్యోగాలు, స్థానాల్లో స్థిరపడి తమ ప్రాంతంలోని వారికి ఆదర్శంగా నిలువాలని పిలుపు నిచ్చారు. ఈ ఏడాది యూనైటెడ్ బై యూనిక్యూ అనే నినాదంతో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. జిల్లాలోని అన్ని వైద్యశాలల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రోగ నిర్ధారణ జరిగితే ఉన్నత దవాఖానల్లో వైద్యం, మందులు అందిస్తున్నారని తెలిపారు. క్యాన్సర్ అంటూ వ్యాధి కాదని, వారిని చేరదీసి వైద్య సహాయం అందించాలని సూచించారు.అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ.. అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాల్లో అన్ని వర్గాలతో ముందుకు వెళ్ళాలనేది ప్రభుత్వ నిర్ణయమని తెలిపారు. ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చూడాలని సూచించారు. క్యాన్సర్ పై డాక్టర్ హారిక వివరించారు. పొగాకు ఉత్పత్తులు, తినే.. మద్యం తాగేవారికే ఎక్కువగా క్యాన్సర్ వస్తుందని తెలిపారు. అలాగే రెడీమేడ్ ఫుడ్స్, ఎక్కువ ప్రాసెస్ చేసిన ఫుడ్స్ తో క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని వివరించారు. రోజు వారి ఆహారంలో కూరగాయలు, పండ్లు తీసుకోవాలని, నిత్యం వ్యాయామం చేయాలని సూచించారు. క్యాన్సర్ నిర్ధారణ, వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, బీసీ సంక్షేమ అధికారి సౌజన్య, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, ఎస్టీ సంక్షేమ అధికారి సంగీత, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీరాజం, సీపీఓ శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

# రుక్మాపూర్ లో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయాలి



**చొప్పదండి ,ఫిబ్రవరి 4 ( ప్రజా జ్యోతి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో టెక్స్ టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వల్లాల కృష్ణ హరి బుధవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు కు ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. జిల్లాలోని కొన్ని వేల పద్మశాలి కుటుంబాలు చేనేత, పవర్లూమ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. 50 సంవత్సరాలు దాటిన చేనేత కార్మికులకు పింఛన్ ఇప్పించాలని, ఇందిరమ్మ చీరలు తయారు చేయడానికి ఆర్డర్లు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. రుక్మాపూర్ లో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేస్తే చొప్పదండి, గర్శకుర్తి, చామనపల్లి తదితర గ్రామాలకు చెందిన పద్మశాలి కుటుంబాలు జీవనోపాధి పొందుతాయని తెలిపారు.

# ఎల్లారెడ్డిపేటలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సాధు వెంకట్ రెడ్డి ఫంక్షన్ హాల్ లో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. తిమ్మాపూర్ కు చెందిన 20 మంది లబ్ధిదారులను చెక్కు అందజేశారు ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ,ఉప సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ కార్యకర్తలు మండల తాసిల్దార్ వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ పాల్గొన్నారు.

# బొప్పాపూర్ విద్యార్థుల చేత నమూనా పార్లమెంట్

**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల బొప్పాపూర్ ప్రభుత్వ పీఎం శ్రీ పాఠశాలలో బుధవారం రోజున పదవ తరగతి విద్యార్థుల చేత నమూనా పార్లమెంట్ను నిర్వహించి ఆసక్తికర చర్చ కొనసాగించారు. పార్లమెంట్లో జరిగే విధంగా కళ్ళ కట్టే విధంగా బడ్జెట్ చర్చ, ప్రశ్నోత్తరాల సమయం ,0 వార్ పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చే విధంగా ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నిర్వహించారు ఆసక్తికరంగా తిలకించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు మాలతి ,సోషల్ ఉపాధ్యాయులచే మంజుల ,పద్మ పర్యవేక్షణ నిర్వహించారు.





## నాగారం అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన్న

**కోనరావుపేట: ఫిబ్రవరి.04(ప్రజా జ్యోతి):**




కోనరావుపేట మండలం నాగారం గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన్న కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు చిన్నారులు అన్నం తినే ఈ పవిత్ర సందర్భాన్ని తల్లితండ్రులు ఆనందంగా జరుపుకున్నారు అలాగే సర్పంచ్ అప్పల నాగభూషణం,ఆధ్వర్యంలో చిన్నారులకు బాలామృతం కోడిగుడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ తీగల అంజలి,ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వార్డు సభ్యులు రమేష్,ప్రశాంత్, లక్ష్మణ్, రామచంద్రం, అంగన్వాడి ఆయా తల్లులు పాల్గొన్నారు.

## మన్నెంపల్లి కళాకారులకు సన్మానం




**తిమ్మాపూర్ ఫిబ్రవరి 4 ( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో ఇటీవల వరంగల్ లో జరిగిన తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారం 2026 వరంగల్ లో అందించారు ఈ కార్యక్రమంలో మన్నెంపల్లి గ్రామానికి సంబంధించిన నాంపల్లి శంకరయ్యకు తెలుగు వెలుగు మహానంది జాతీయ పురస్కారంతో సత్కరించడం జరిగింది అదేవిధంగా శ్రీ చెన్నకేశవ కళాకారుల బృందం అలాగే శ్రీ రామ కళారుల బృందానికి 21 మందికి ప్రశంసా పత్రాలు అందించారు ఇందుకుగాను తిమ్మాపూర్ మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు మన్నెంపల్లి గ్రామ సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్ నాంపల్లి శంకరయ్య తో పాటుగా శ్రీ చెన్నకేశవ కళాకారులు, శ్రీరామ కళాకారుల బృందాన్ని అభినందించి గ్రామపంచాయతీ ఆవరణలో వారిని సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పొన్నం సునీత అనిల్ గౌడ్ మాట్లాడుతూ మన్నెంపెల్లి గ్రామాన్ని అన్ని వేదికలలో గ్రామ పేరును ముందుకు తీసుకెళుతున్న గ్రామ కళాకారుల బృందాన్ని ప్రత్యేకంగా అభినందించడంతోపాటు ముందు ముందు కూడా మన్నేపల్లి గ్రామాన్ని రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయస్థాయిలో పేరు తీసుకురావాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బూడిద కిషోర్,వార్డు సభ్యులు సుధాగోని పరశురాములు, పోతుగంటి రమేష్, దరిపెల్లి రమేష్, దుర్గం జంపయ్య, కారోబార్ సురేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల వేళ ఒత్తిళ్లకు లోనుకావొద్దు

### టెన్త్ విద్యార్థినులతో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**తిమ్మాపూర్ఫిబ్రవరి4(ప్రజాజ్యోతి):**
పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా పదో తరగతిలో



మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. బుధవారం మార్నింగ్ వాక్ కు వెళ్లి తిరిగి వస్తున్నప్పుడు ఎల్ఎండీ కాలనీలో జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో విద్యార్థినులతో ముచ్చటించారు. పరీక్ష రాసేందుకు ప్రశాంతంగా వెళ్లాలని, ఆందోళన,ఒత్తిడులకుగురికావద్దన్నారు. కష్టపడి చదివే విద్యార్థులు పరీక్షలను ఇష్టంగా రాస్తారన్నారు. ఇప్పటికైనా పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పట్టుదలతో చదవాలని ఆయన సూచించారు. పదవ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులతో వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. చదువుల్లో రాణిస్తూ భవిష్యత్తుల్లో మంచి ఉద్యోగాలు సాధించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

### ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

### సిరిసిల్ల, వేములవాడ లో డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బీ గితేతో కలిసి పరిశీలన



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఫిబ్రవరి -- 04 (ప్రజాజ్యోతి):**
ఫిబ్రవరి 11 వ తేదీన నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో చేస్తున్న ఏర్పాట్లను ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి బుధవారం పరిశీలించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జిల్లా పరిషత్ స్కూల్, వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేయనున్న మున్సిపల్ ఎన్నికల సామగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం చేసుకున్న ప్లాన్ ను ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితే తో కలిసి పరిశీలించారు. స్కూల్, కళాశాల ఆవరణల్లో చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి పలు సూచనలు చేశారు. అలాగే సిరిసిల్ల, వేములవాడ పట్టణంలోని సీ నారాయణరెడ్డి కళా మందిరాల్లో రిసెప్షన్ కేంద్రం, కౌంటింగ్ కేంద్రం కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు చేయాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ హాల్‌లో భద్రతా ఏర్పాట్లు, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సరఫరా, తాగునీరు, తదితర సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కౌంటింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. వాహనాల పార్కింగ్ కోసం చదును చేస్తున్న స్థలాన్ని సందర్శించారు. కళా మందిరం లోపల స్ట్రాంగ్ రూం, ఓట్ల లెక్కింపు కోసం ఎన్ని టేబుల్స్, అధికారులు, పోటీలో ఉన్న అభ్యర్థులకు కోసం చేస్తున్న ఏర్పాట్లను సందర్శిచారు. వాహనాల పార్కింగ్, క్రమబద్ధమైన రాకపోకలు ఉండేలా ప్రణాళిక సిద్ధం చేయాలని తెలిపారు. మీడియా సెంటర్ ఏర్పాటుపై సూచనలు చేశారు. పరిశీలనలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి, సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, సంపత్ కుమార్, నోడల్ అధికారులు శ్రీనివాసాచారి, ప్రవీణ్, తహసీల్దార్లు మహేష్ కుమార్, జయంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

# యాప్‌లో నిల్ షాపుల్లో యూరియా ఫుల్



**శంకరపట్నం, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**
శంకరపట్నం మండలంలోని గ్రామాల్లో యూరియా బస్తాల కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇంటి నుంచే యూరియా బుక్ చేసుకునేలా రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల బుకింగ్ యాప్‌ను తీసుకొచ్చినా, యాప్ సరిగా పనిచేయక రైతులు అవస్థలు పడుతున్నారు. యాప్‌లో బుకింగ్ కావడం లేదని, అయితే షాపుల్లో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. యాప్ సమస్యల కారణంగా సమయానికి యూరియా దొరకక పంటలకు నష్టం జరుగుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులను సంప్రదించినా సరైన స్పందన లేదని, తమను పట్టించుకునే పరిస్థితి కనిపించడం లేదని వాపోతున్నారు. వెంటనే యాప్ లోపాలను సరిచేసి, రైతులకు సులభంగా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 4 ప్రజారక్షణ):**
ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి అభివృద్ధికి సహకరించాలని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఓటర్లను కోరారు. బుధవారం 63వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి కర్రె పావని పావనికి మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. గత పదేళ్లుగా డివిజన్‌లో అభివృద్ధి కుంటుపడ్డదని, కర్రె పావనిని గెలిపిస్తే అభివృద్ధికి నిధులు కేటాయించి డివిజన్ అంతర్గత సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, ఆకారపు భాస్కర్ రెడ్డి, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న మొబైల్ ఫోను అప్పగించిన పోలీసులు



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన దివిటి నరసయ్య కి చెందిన సెల్ ఫోన్ పోగొట్టుకోగా ఇట్టి ఫోను పోలీస్ స్టేషన్ టెక్నికల్ సహాయతో సెల్ఫోన్ లొకేషన్ ట్రేస్ చేసి అక్కడికి బ్లూ కోర్టు కానిస్టేబుల్ సాయి విహార్ హోంగార్డు అక్క పెల్లి శివారులో గుర్తించి బాధితుడికి అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై రాహుల్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని కోరారు.

# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ పిలుపు**

**తంగళ్ళపల్లి ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ట్రైబల్ వెల్ఫేర్ సొసైటీ స్కూల్ మరియు కళాశాల విద్యార్థులకు ప్రముఖ సైకాలజిస్ట్ కె. పున్నంచందర్ అవగాహన కార్యక్రమాని నిర్వహించినారు. ఈ సందర్భంగా పున్నంచందర్ మాటాడుతూ ఈ రోజుల్లో యువత మత్తు పదార్థాల వైపు ఆకర్షితులవడం సమాజానికి తీవ్రమైన ఆందోళన కలిగించే విషయమని అన్నారు. గంజాయి,మద్యం,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తాత్కాలిక ఆనందాన్ని ఇస్తాయని భావించినా,అవి దీర్ఘకాలంలో శారీరక,మానసిక,సామాజిక నష్టాలకు దారితీస్తాయనీ తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల యువతలో చదువుపై ఆసక్తి తగ్గడం,ఆత్మనియంత్రణ కోల్పోవడం,ఆందోళన,డిప్రెషన్,ఆత్మహత్య ఆలోచనలు పెరగడం వంటి ప్రమాదకర పరిణామాలు ఎదురవుతున్నాయనీ తెలిపారు. అంతేకాకుండా కుటుంబ జీవితం, వృత్తి జీవితం కూడా తీవ్రంగా ప్రభావితమవుతోంది అని అన్నారు. యువత జీవితంలో ఎదురయ్యేఒత్తిడి,నిరుద్యోగసమస్యలు,స్నేహితులప్రభావం,తప్పుడ ం సమాచారమే మత్తు పదార్థాల బానిసత్వానికి ప్రధాన కారణాలని తెలిపారు. సమస్యల నుంచి తప్పించుకోవడానికి మత్తును ఆశ్రయించడం పరిష్కారం కాదనీ తెలుపుతూ సమస్యలను మరింత పెంచే మార్గం మాత్రమేనని అన్నారు.ఈసందర్భంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,సమాజం మొత్తం కలిసి యువతకు సరైన మార్గనిర్దేశం చేయాల్సిన




అవసరం ఉంది. యువత తమ సమస్యలను స్వేచ్ఛగా చెప్పుకునే వాతావరణాన్ని కల్పించాలి. మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ కోరారు. అవసరమైనప్పుడు మానసిక ఆరోగ్య నిపుణుల సహాయం తీసుకోవాలని పిల్లలకు సూచించారు. పరీక్షల ఒత్తిడి,భయం,ఆత్మహత్యల నిరోధంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు అలువల ఈశ్వర్,కళాశాల ప్రిన్సిపాల్ పి.రజనీ,వైస్‌ప్రిన్సిపాల్ఎం. శ్రీవిద్య,షాలిని,సవిత,శ్వేత,విజయశ్రీ విద్యార్థులు పాల్గొన్నారు.

# 14వ వార్డు సమగ్ర అభివృద్ధే లక్ష్యం

**గడప గడపకు ప్రచారంలో పద్మ అబ్బయ్య**

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా వేగోళం పద్మ అబ్బయ్య గడప గడపకు వెళ్లి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పాలకుల నిర్లక్ష్యంతో 14వ వార్డు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. అర్హులైన ప్రజలకు రేషన్ కార్డులు కూడా అందించలేని నాయకులు మనకు అవసరమా అని ప్రజలను ప్రశ్నించారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంగా అధికారంలోకి వచ్చిన తరువాత అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్నబియ్యం వంటి ప్రజలకు నచ్చే సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తాను ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని పేర్కొన్నారు.14వ వార్డులో పూసాల స్మశానవాటికలో మరియు స్మశానవాటిక దారిలో విద్యుత్ స్తంభాలు, వీధి దీపాలు, కరెంట్ మీటర్లు ఏర్పాటు చేయించామని తెలిపారు. అలాగే విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో



కొత్త బుద్ధిలు ఏర్పాటు చేసి, అదనపు స్తంభాలు వేయించామని చెప్పారు.భవిష్యత్తులో ప్రతి వీధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు ఏర్పాటు చేసి 14వ వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు సహా అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని పద్మ అబ్బయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్,ఆది శ్రీనివాస్ గడపగడప ప్రచారం

**వేములవాడ, ఫిబ్రవరి, 4: ప్రజాజ్యోతి:** మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వేములవాడ పట్టణంలోని 8వ వార్డులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం పర్యటించారు. ఈ వార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాగరం వెంకటస్వామికి మద్దతుగా ఆయన గడపగడపకు తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగాతిప్పపురంఅంబేద్కర్‌విగ్రహానికిపూలమాలలువేసిఆది. శ్రీనివాస్,నివాళులర్పించారు.... అనంతరం 8వ వార్డులోఏర్పాటుచేసినకాంగ్రెస్పార్టీఎన్నికలకార్యాలయాన్నిఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సాగరం వెంకటస్వామిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆది శ్రీనివాస్ కోరారు. పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి స్పష్టమైన విజన్ ఉందని, సామాన్యులకు అందుబాటులో ఉండే వెంకటస్వామి వంటి అభ్యర్థులను గెలిపిస్తే వార్డు రూపురేఖలు



మారుతాయని ఆయన పేర్కొన్నారు. వార్డులో డ్రైనేజీ సమస్యలు, మౌలిక వసతుల కల్పనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వంతోనే అభివృద్ధి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):** సామాజిక సమానత్వం ద్వారానే అన్ని వర్గాలు, తద్వారా దేశం అభివృద్ధి చెందుతాయని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భగత్ నగర్ లోని ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో 'తెలంగాణ సామాజిక న్యాయ దినోత్సవం' నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడమే ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. దివ్యాంగులు, నిరుపేదలందరికీ సమాన అవకాశాలు కల్పించాలని, వృద్ధులకు న్యాయం, సేవా అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికి ఒకరు సహకరించుకుంటూ సమాజాన్ని గొప్పగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గొప్ప ఆశయంతో ముందుకు వెళ్లాలని, ముఖ్యంగా బాలికలు ఉన్నత విద్య అభ్యసించి ఉపాధి అవకాశాలతో ఆర్థిక సాధికారత సాధించాలని తెలిపారు.జిల్లా రెవిన్యూ అధికారి బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అన్ని వర్గాలు అభివృద్ధి చెందినప్పుడే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. సామాజిక న్యాయ దినోత్సవ ప్రతిజ్ఞ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వసతి గృహాన్ని సందర్శించారు. హాస్టల్లో విద్యార్థుల కోసం అమర్చిన గీజర్, పలు సౌకర్యాలు పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి అనిల్ ప్రకాష్, వసతి గృహ సంక్షేమ అధికారి శ్రీదేవి పాల్గొన్నారు.

# రైల్వే లైన్ పనులు గడువులోగా పూర్తి చేయాలి

**వేములవాడ, ఫిబ్రవరి, 4:ప్రజాజ్యోతి:** కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను గడువులోగా పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు.కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ వివిధ శాఖల అధికారులతో కలిసి బుధవారం హాజరయ్యారు.నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.వీడియో కాన్ఫరెన్సులో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, రైల్వే, ఫారెస్ట్ శాఖ అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సన్ షైన్ పాఠశాల పెగడపల్లి విద్యార్థుల చేనేత మగ్గం సందర్శనం

**కాల్వ శ్రీరాంపూర్ ఫిబ్రవరి 3 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .పెగడపల్లి గ్రామంలో .గల సన్ షైన్. పాఠశాల. విద్యార్థులు.కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో. గోలి రమణయ్య మగ్గంతో బట్టలు తయారు చేస్తున్న తీరును.



వి ష ే ో ర ్ య ా ల ్ ర ్ గా . మంగళవారం రోజున సందర్శించారు.మగ్గంతో బట్టలను తయారు చేస్తున్న తీరును .విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. గో లి రమణయ్య ను .శాలువలతో. ఉపాధ్యాయ బృందం సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్. సయ్యద్ న సీర్ ఉపాధ్యాయ బృందం. విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్ నిరంతర అభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం

### ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



**సుల్తానాబాద్ ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**
సుల్తానాబాద్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని గౌరవ పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ చింతకుంట విజయరమణారావు హామీ ఇచ్చారు. బుధవారం ఉదయం జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మార్నింగ్ వాక్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయరమణారావు ఈ సందర్భంగా మాట్లాడారు.వాకర్స్ కోసం మైదానంలో ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామని, పాత గదులను కూల్చివేసి గ్రౌండ్‌ను మరింత వెడల్పు చేస్తామని తెలిపారు. అలాగే మైదానంలో ప్రత్యేక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని, వ్యాయామం కోసం ఆధునిక సదుపాయాలతో కూడిన జిమ్‌తో పాటు అవసరమైన ఇన్‌స్ట్రుమెంట్లు అందుబాటులో ఉంచుతామని చెప్పారు.తాను చదువుకున్న కాలేజీని అభివృద్ధి చేయడం తన లక్ష్యమని, ఇది తనకు లభించిన అదృష్టమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇందులో భాగంగా హైస్కూల్‌కు నూతన భవనం నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. సుల్తానాబాద్ పట్టణం నిరంతర అభివృద్దే కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.గత రెండేళ్ల కాలంలో సుల్తానాబాద్ పట్టణ అభివృద్ధికి రూ.20 కోట్లను ఖర్చు చేశామని, ప్రస్తుతం మరో రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. పెద్ద చెరువును రూ.8 కోట్ల 50 లక్షలతో మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తామని, ఐబి పాత భవనాన్ని కూల్చివేసి రూ.4 కోట్లతో నూతన గెస్ట్ హౌస్ నిర్మాణం చేపడతామని ప్రకటించారు. అదేవిధంగా నూతన మున్సిపల్ కార్యాలయ భవనం నిర్మాణంతో పాటు, తెలంగాణ చౌరస్తా నుంచి గట్టేపల్లి క్రాసింగ్ వరకు రూ.7 కోట్ల 50 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.సుల్తానాబాద్ పట్టణంలో దాదాపు 220కు పైగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిరుపేదలను ఆదుకున్నామని పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యమని విమర్శించారు. ప్రజలు తమ పనితీరును, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను గమనించి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వాకర్సు పలువురు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## అవకాశమిస్తే 24 వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**వేములవాడ, ఫిబ్రవరి, 4:(ప్రజాజ్యోతి.**
వేములవాడ మున్సిపాలిటీ 24వ వార్డు అభివృద్ధిలో వెనుకబడి ఉండటం బాధాకరమని, తనకు ఒక్క అవకాశం ఇస్తే వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దుతానని బిజెపి అభ్యర్థి రాపల్లి శ్రీధర్ అన్నారు...బుధవారం ఆయన వార్డులోని పలు వీధుల్లో ప్రచారం నిర్వహించి కమలంగుర్తుకు



ఓటువేయాలనిఅభ్యర్థించారు.ఈ సందర్భంగాశ్రీధర్,మాట్లాడుతూ.. వార్డులోరోడ్లపరిస్థితిదయనీయంగా ఉందని, తానుగెలిచినవెంటనే రోడ్ల అభివృద్ధికి పెద్దపీటవేస్తానని తెలిపారు.ప్రతిఇంటికిసురక్షితమైన మినరల్ వాటర్ అందించే బాధ్యత తీసుకుంటానని భరోసా ఇచ్చారు. గతంలోసుభాష్ నగర్ తొమ్మిదోవార్డుకౌన్సిలర్గాసేవలందించానని,తాను లయన్స్ క్లబ్ ద్వారా అనేక సామాజిక సేవలు అందించిప్రజలమన్ననలుపొందానని గుర్తుచేశారు....గత కొద్ది రోజులుగా 24 వార్డులో ఒంటరిగానే ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలుతెలుసుకుంటున్నాను,ప్రజలందరూ నన్ను తమ ఇంటికొడుకులా,అన్నలాభావిస్తున్నారుమీఇంట్లోఒకవ్యక్తిలాసేవచేసేందు కు కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించండి" అని ఆయన విజ్ఞప్తి చేశారు.

## మున్సిపల్ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులకు నియమావళి పై అవగాహన

**-ప్రచారం లో 10వేల నగదు మించారాదు**

**-అభ్యర్థుల ఖర్చు లావాదేవీలు బ్యాంకు తో ఉండాలి**

**-ఎన్నికల పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్**

**జమ్మికుంట, ఫిబ్రవరి04 ( ప్రజాజ్యోతి ):**
రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో పోటీచేస్తున్న అభ్యర్థులకు సాధారణ ఎన్నికల నియమావళి పై మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జితేందర్ రెడ్డి, జిల్లా వ్యయ పరిశీలకులు మనోహర్ లు హాజరై బుధవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎన్నికల ప్రచారంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అభ్యర్థులకు ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. పోటీ చేసే అభ్యర్థులు లక్ష మించి ఖర్చు చేయరాదని, ప్రచారం చేసే అభ్యర్థుల వద్ద 10వేలు మించి ఉండరాదని వారు వివరించారు. అభ్యర్థులు నామినేషన్ సమయం నుండి ఎన్నికల వరకు పెట్టే ఖర్చులన్నీటిని బ్యాంకు ఖాతా తీసి దాని ద్వారా లావాదేవీలు నిర్వహించాలని సూచించారు గరిష్ట ఖర్చు లక్ష దాటకుండా చూసుకోవాలని పేర్కొన్నారు. ఎన్నికల రోజు ఏవైనా సందేహాలు ఉంటే ఓటింగ్ పై అనుమానాలు ఉంటే అధికారులకు రాతపూర్వకంగా ఇచ్చినప్పుడే వాటిని పరిగణలోనికి తీసుకుంటామని తెలిపారు.ఏజెంట్ లపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి సహకరించాలని వారు కోరారు.**ప్రచార వాహనాలు, ర్యాలీలకు ముందస్తు అనుమతి తప్పనిసరి :**



మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రచార వాహనాలు, ర్యాలీలు నిర్వహించాలంటే ముందస్తు అనుమతి తప్పనిసరి పొందాలని జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు నిర్వహించి, ప్రచార సమయంలో పాటించాల్సిన నిబంధనలు, అనుమతులు, సమయ పరిమితులపై వివరించారు.ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన సీఐ, అందరూ శాంతియుతంగా నియమావళి ప్రకారం ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడి, ఆర్ వో లు, పోటీలో ఉన్న అభ్యర్థులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

### పటిష్ట బందోబస్తును కలెక్టర్ పమేలా సత్పతి తో కలిసి సమీక్షించిన సీపీ గౌష్ ఆలం

**చొప్పదండి, ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):**
ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చొప్పదండి మండలం గుమ్లాపూర్ శివారులో గురువారం ఎన్నికల సభలో ప్రసంగించనున్నారు.ఈ పర్యటన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించారు.గుమ్లాపూర్ వద్ద ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం, హెలిపాడ్ పార్కింగ్ స్థలాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సీపీ అధికారులను ఆదేశించారు.బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు అధికారులకు, సిబ్బందికి, సీపీ మ్యాప్ ద్వారా రూట్ మ్యాప్ విధులను వివరించారు. ఎక్కడా చిన్నపాటి లోటుపాట్లు లేకుండా భారీ పోలీస్ మోహరింపును ఏర్పాటు చేసినట్లు సీపీ స్పష్టం చేశారు. సభా ప్రాంగణం, చుట్టుపక్కల ప్రాంతాలను డ్రోన్ కెమెరాల ద్వారా నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా భద్రతా చర్యలు చేపట్టారు. సభకు వచ్చే భారీ జనం వాహనాల దృష్ట్యా



ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు. ట్రాఫిక్ జామ్ కాకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ట్రాఫిక్ విభాగాన్ని ఆదేశించారు. సభా ప్రాంగణంలో బారికేడ్ల నిర్మాణం, ప్రజల రాకపోకల మార్గాలను పరిశీలించి, భద్రతా ప్రమాణాల మేరకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి, ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్, ఐ అండ్ పిఆర్ విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్,సీపీ

**కరీంనగర్ క్రైం, ఫిబ్రవరి 04,ప్రజాజ్యోతి:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 5న చొప్పదండి నియోజకవర్గంలోని గుమ్లాపూర్ లో పర్యటనకు హాజరు కానున్న నేపథ్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి పోలీస్ కమిషనర్‌గౌస్ ఆలం ఏర్పాట్లను పరిశీలించారు,సభా ప్రాంగణం, ప్రత్యేక పార్కింగ్ ప్రాంతాలను పరిశీలించి, పోలీస్ అధికారులకు సూచనలు చేశారు. సీఎం పర్యటనలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ రాకపోకలు, భద్రతా చర్యలు కఠినంగా అమలు చేయాలని ఆదేశించారు,?ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులతో పాటు రెవెన్యూ, ఫైర్, ఆర్ అండ్ బి,ఫారెస్ట్, వైద్య, ఎక్సైజ్,ఐ అండ్ పిఆర్ విభాగాల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు



పాల్గొన్నారు.

# కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి

**10వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కేడం వరలక్ష్మి కిషోర్ జోరుగా ఇంటింటా ప్రచారం**

పెద్దపల్లి, ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):
పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని రంగంపల్లి 10వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి కేడం వరలక్ష్మి--కిషోర్ బుధవారం విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎన్నికల నేపథ్యంలో ప్రచారాన్ని ఉధృతం చేసిన అభ్యర్థులు, వార్డులోని ప్రతి వీధి, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. ఇంటింటా ప్రచారం సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్న వారు, తాము ఎన్నికైన అనంతరం చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలపై వివరంగా చర్చించారు. రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ వంటి మౌలిక వసతుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అలాగే పేదలు, మహిళలు, యువత, వృద్ధుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కేడం వరలక్ష్మి. కిషోర్ మాట్లాడుతూ, బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంతో పాటు పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలో అనేక అభివృద్ధి పనులు జరిగాయని గుర్తు చేశారు. గత పాలకుల హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజలకు మౌలిక వసతులు మెరుగుపడ్డాయని తెలిపారు. మరోసారి ప్రజలు ఆశీర్వదిస్తే రంగంపల్లి 10వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ



వార్డుగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ప్రజల విశ్వాసం, మద్దతుతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న వారు, కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఇంటింటా ప్రచార కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనగా, స్థానిక ప్రజలు ఉత్సాహంగా స్పందిస్తూ అభ్యర్థికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఎన్నికల వేళ వార్డులో బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం కనిపించింది.

# అభివృద్ధి చేసింది మేమే గెలిచేది మేమే

**చొప్పదండిలో ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్**

చొప్పదండి, ఫిబ్రవరి 4(ప్రజా జ్యోతి):
మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న చొప్పదండిని మున్సిపల్ గా అప్గ్రేడ్ చేసి అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ పార్టీ అని, ఇప్పుడు జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో చొప్పదండి మున్సిపల్ పై ఎగిరేది బీఆర్ఎస్ పార్టీ జెండా అని మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు. చొప్పదండి పట్టణంలోని రెండో వార్డ్ లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాదూరి సరోజన కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్,గెల్లు శ్రీనివాస్ యాదవ్లు పాల్గొని ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మున్సిపల్ గా అప్గ్రేడ్ చేసి కోట్లాది నిధులు వెచ్చించి చొప్పదండి పట్టణమును అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్న బీఆర్ఎస్ పార్టీ హయాంలో నిర్మాణం చేసిన సెంటర్ లైటింగ్ పనులను, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను పూర్తి చేయడం చేతకాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఈ ఎన్నికల్లో చొప్పదండి పట్టణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వార్డుల ఇన్చార్జిలకు అవగాహన సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ బీఫామ్ పొందిన అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలని కోరారు. అందరు సమన్వయంతో పని చేసి చొప్పదండి పట్టణంలో గులాబీ జెండా



ఎగురవేయాలని సూచించారు. ప్రతివార్డులలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని వివరించి ఓట్లు అభ్యర్థించాలాని కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వెల్మ శ్రీనివాస్ రెడ్డి,పట్టణాధ్యక్షుడు బత్తిని సంపత్ గౌడ్, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, మాదూరి శ్రీనివాస్, నలుమాచు రామకృష్ణ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అజ్జు, ఎండి జహీర్, నాయకులు పోరండ్ల నితీష్, పెద్దెల్లి అనిల్, నరేష్ రావణ్,బీసవేణి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హామీల అమలులో విఫలం కారణంగానే చొప్పదండిలో సీఎం రేవంత్ రెడ్డి సభ

**బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్**

చొప్పదండి, జనవరి 4 ( ప్రజా జ్యోతి):
కొత్తగా ఏర్పడినటువంటి చొప్పదండి మున్సిపాలిటీలో బిజెపి గెలుస్తుందని భయంతో సాక్షాత్తు సీఎం రేవంత్ రెడ్డి సభ పెట్టడం కాంగ్రెస్ పార్టీ దివాలా కోరు తనానికి,ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పనితీరుకు నిదర్శనమని మండల బిజెపి అధ్యక్షుడు మొగిలి మహేష్ విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కౌలు



రైతులకు రైతు భరోసా , రైతుబంధు, వృద్ధాప్య పెన్షన్ , నిరుద్యోగ భృతి,మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం,మహిళలకు లాప్టాప్ లు, స్కూటీలు ఇచ్చిన తర్వాతనే ఎన్నికల్లో ఓటు అడగాలని మహేష్ అన్నారు.

# ఓడేడు మాజీ సర్పంచ్ పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి జయంతి

**అన్న ఆశయాలకు అనుగుణంగా గ్రామ ప్రజల కష్టసుఖాలలో మా కుటుంబం అందుబాటులో ఉంటుంది**

**సర్పంచ్ కవిత కిషన్ రెడ్డి**



ముత్తారం, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):
ఓడేడు గ్రామ సర్పంచ్ పోతిపెద్ది కిషన్ రెడ్డి సోదరుడు పోతిపెద్ది ప్రభాకర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన ప్రజలు ఈ సందర్భంగా పోతిపెద్ది కిషన్ రెడ్డి మాట్లాడుతూ మా అన్న మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి సేవలు మర్చిపోలేనియని, అన్నారు వారి స్ఫూర్తి తో గ్రామ ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకుంటూ ముందుకి వెళ్తామని వారి ఆశయాలకు అనుగుణంగా గ్రామ ప్రజలకు సేవలు అందిస్తూ అందుబాటులో ఉంటామని తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు మరియు విద్యార్థులకి పండ్లు మరియు స్వీట్స్ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పోతిపెద్ది రాజేష్ రెడ్డి, పొన్నం మధుకర్ రెడ్డి ముత్తారం మండల్ మాజీ సింగిల్ విండో చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పారుపల్లి మాజీ సర్పంచ్ నీలం రామస్వామి, మరియు ఉప సర్పంచ్ దాసరి ప్రశాంత్ గౌడ్, మాజీ సర్పంచ్ ఇల్లందుల అశోక్ గౌడ్, ఓరుగంటి శ్రీపతి, వార్డు సభ్యులు పూదరి స్వప్న మహేందర్ నరెడ్ల రమేష్ దాసరి దామోదర్ మహమ్మద్ కాజా కొలిపాక లక్ష్మి చంద్రయ్య, రత్న రాజేశ్వరి ఎల్లయ్య, రత్న రవీందర్, షేర్ స్వామి, మస్కే సదానందం అయితే రాజు, బీరవెల్లి మురళీధర్, తీగల రాజేశ్వరరావు, ఎర్రవల్లి పాపారావు దాసరి రవీందర్, కారోబార్ అక్కపాక ప్రభాకర్, రత్న సురేష్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు..

# మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి

**చిత్రపటానికి ఘన నివాళి**

**రామ్ రెడ్డి చేసిన సేవలు ప్రజల మదిలో చిరస్మరణీయం**

ముత్తారం ఫిబ్రవరి, 04 (ప్రజా జ్యోతి):
మంథని మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రామ్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందాగ చందుపట్ల రామ్ రెడ్డి ఆత్మకి శాంతి కలగాలని బుధవారం రోజు మండలంలోనీ ఓడేడు గ్రామంలో బిజెపి నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు రామ్ రెడ్డి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభిమానులు మండల బి.ఆర్.ఎస్ నాయకులు, పోతుపెద్ది కిషన్ రెడ్డి, మాజీ పీఎసీస్ ఎస్. చైర్మన్ గుజ్జుల రాజిరెడ్డి, పాల్గొని నివాళులు అర్పించి సంతాపం తెలిపి వారు మాట్లాడారు. మండల నాయకులు అభిమానులు చంద్రపట్ల రామ్ రెడ్డి చేసిన సేవలు, మండల ప్రజలు, గ్రామ ప్రజలు మర్చిపోలేరని, మాజీ ఎమ్మెల్యేగా, మండల ఎంపీపీ గా ఉన్న కాలంలో ఆయన మండలానికి ఎన్నో సేవలు అందించారని, ఆయన చేసిన కార్యక్రమాలు చిరస్మరణీయంగా ఉంటాయని నిజాయితీ పరమైన లీడర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు వివిధ పార్టీల నాయకులు, పాల్గొన్నారు.



# ఇన్‌స్టాగ్రామ్‌లో మైనర్ బాలికకు వేధింపులు



వేములవాడ, ఫిబ్రవరి, 4:ప్రజాజ్యోతి. ఇంస్టాగ్రామ్ ద్వారా మైనర్ బాలిక సభ్యకరమైనమెసేజ్లుచేస్తూ, ఫొటోలు,పంపించిప్రేమిస్తున్నానంటూ వేధిస్తున్న మైనర్‌బాలుడుపైకేసు నమోదుచేసివిచారణ,అనంతరంమైనర్ బా లుడిని ఈ రోజు జువెనైల్ బోర్డు ముందర సత్ప్రవర్తన గురించిప్రవేశపెట్టడం జరిగిందనిఒకప్రకటనలోచందుర్తిజ×వెంకటేశ్వర్లు తెలిపారు.. పూర్తి కథనం ప్రకారం మైనర్ బాలుడు తన ఇంస్టాగ్రామ్ ఐడి నుండి మైనర్ బాలిక ఇంస్టాగ్రామ్ ఐ డి కిఅసభ్యకరమైనసందేశాలు పంపిస్తూమరియుతననుప్రేమించాలని లేదంటేమీతల్లిదండ్రులకు నీగురించిఅసభ్యకరంగాచెప్తానంటూ బెదిరిస్తున్నడని దరఖాస్తు మేరకుమైనర్,బాలికతల్లిఫిర్యాదు మేరకు ఫోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నట్లు,ఎవరైనా సోషల్,మీడియావేదికగాఅసభ్యకరమైన సందేశాలు పంపిస్తూ అమ్మాయిలనువేధించినట్లుఫిర్యాదు అందినచోవారిపైకఠినచర్యలు తీసుకుంటామని తెలిపారు.

## గాలం గుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నూతన కార్యవర్గం

**అధ్యక్షుడిగా గోగురు చిన్న శ్రీనివాస్ రెడ్డి**



**ఎల్లారెడ్డిపేట ఫిబ్రవరి 4( ప్రజా జ్యోతి ):**
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గొల్లపల్లి కి చెందిన గాలం గుట్ట ఆంజనేయస్వామి దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గోగురు చిన్న శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యక్షుడుగా దాసరి పవన్ కుమార్ ,జనరల్ సెక్రెటరీగా మద్దిలేని కృష్ణ, క్యాషియర్ గా డీలర్ చంద్రం ,మనోహర్ ,కాసుల రాములు ,పెంజర్ల ప్రభుదాస్, దాసరపు అశోక్, కొండ దేవాగౌడ్ ,పిల్లి రవి,పాటి నరసింహులు ,ఎన్నికయ్యారని పాలకవర్గం తెలిపారు.

## మాజీ జెడ్పీటిసి లంక సదయ్యను .ఆశీర్వదించిన

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు.**

**కాల్వ శ్రీరాంపూర్ డిసెంబర్ 4 (ప్రజా జ్యోతి):**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని .మల్యాల గ్రామానికి చెందిన .మాజీ జెడ్పీటిసి లంక సదయ్య పుట్టినరోజు సందర్భంగా. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావును. శాలువా. బొకేతో సన్మానించారు .ఎమ్మెల్యే లంక లంక సదయ్యను. ఆశీర్వదించారు.



# గోపు ను గెలిపిస్తే అంచనాలకు మించి అల్లునూరు అభివృద్ధి

**ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



తిమ్మాపూర్ ఫిబ్రవరి 4( ప్రజాజ్యోతి ):
కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపిస్తే అల్లునూరు సమగ్ర అభివృద్ధికి పాటుపడతామని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అల్లునూరులో మున్నూరు కాపులతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఈనెల 11వ తేదీ జరిగే ఎన్నికల పోలింగ్ లో చేతి గుర్తుకు ఓట్లేసి కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డిని గెలిపించాలని కోరారు.ఎన్నికల్లో గోపు మల్లారెడ్డిని ఆశీర్వదిస్తే అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. ఇప్పటికే అల్లునూరులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, ఇంకా చేపటాల్సిన వాటిని త్వరలో ప్రారంభిస్తామన్నారు.గతంలో ఎన్నడూ లేని విధంగా కుల సంఘాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదన్నారు.సమాజంలో వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం పాటుపడుతున్నదని చెప్పారు. అల్లునూరు అన్నా. అల్లునూరు గ్రామంపైన,ముఖ్యంగా అల్లునూరు ప్రజలపైన తనకు ప్రత్యేక అభిమానమని, కష్టకాలంలో తనకు వెన్నంటి ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేసి మరోమారు అభిమానాన్ని చాటుకున్నారు. తన మాదిరిగా స్థానికుడైన గోపు మల్లారెడ్డిని కూడా ఆదరించి అక్కున చేర్చుకోవాలని ఆయన కోరారు.గ్రామాభివృద్ధి విషయంలో ఎవరూ ఎలాంటి అనుమానాలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని,ఎవరి అంచనాలకు అందని విధంగా అల్లునూరును అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతామన్నారు.అన్ని కుల సంఘాలను అభివృద్ధి పర్చాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం పని చేస్తున్నదని కవ్వంపల్లి చెప్పారు. కుల సంఘాలకు ప్రభుత్వ స్థలాలు ఇవ్వడమే కాకుండా వాటి నిర్మాణాలకు నిధులు కూడా మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి వివరించారు. ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలు చెప్పే మాటలను నమ్మవద్దని, అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీనే ఎన్నికల్లో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ కాంగ్రెస్ అభ్యర్థి గోపు మల్లారెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు తమ్మనవేణి రమేశ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ సల్ల రవీందర్, పార్టీ నాయకులు కంది లక్ష్మినారాయణ రెడ్డి, చిందం కిష్టయ్య, కంది అశోక్ రెడ్డి, దాసం నాగేందర్, జాప రాఘవ రెడ్డి, జేవీ మల్లారెడ్డి, మామిడి నరేందర్ రెడ్డి, సింగం శ్రీనివాస్, ప్రశాంత్ గౌడ్,ఎం.స్వాతి శ్రీకాంత్ గౌడ్, అట్ల అనిల్ కుమార్ ముదిరాజ్, తొర్తి అరవింద్ తోపాటు మున్నూరు కాపు సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి పదివేయిలు అందజేత



**తిమ్మాపూర్ ఫిబ్రవరి 4 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మనగర్ గ్రామపంచాయతీలో సపాయి కార్మికురాలుగా పనిచేస్తున్న కాసిపాక వజ్రమ్మ భర్త కాసిపాక వెంకటి ఇటీవల మరణించగా బుధవారం సర్పంచ్ పొన్నాల సంపత్, పాలకవర్గ సభ్యులు వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది. అలాగే వెంకటి ఉమ్మడి గ్రామపంచాయతీ లో సపాయి కార్మికుడిగా చేసిన సేవలను ఎప్పటికి మర్చిపోలేనివని గుర్తు చేసుకోవడం జరిగింది అలాగే గ్రామ పంచాయితీ తరుపున 10,000/-ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నాల సంపత్, ఉపసర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి,వార్డు సభ్యులు ఎడ్ల అర్చన-అంజిరెడ్డి,కన్నం రజిత -అనిల్, పొన్నాల లాస్య-తిరుపతి, గూడ కమలకర్ గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్ , కారోబార్ జవహర్ సిబ్బంది బొబ్బిలి అఖిల్, స్థానికులు మునిగంటి రాజేందర్,

కన్నం ఎల్లయ్య, కన్నం లింగయ్య, కన్నం లక్ష్మణ్, బమండ్లరాజు,లింగంపల్లిసాయి,బామాండ్లనర్సింగమ్,తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలోబీజేపీఅభ్యర్థులను,గెలిపించండి



**వేములవాడ, ఫిబ్రవరి,4: ప్రజాజ్యోతి.**
వేములవాడపట్టణంలోబుధవారంరోజునకేంద్రమంత్రి,బండి.సంజయ్,తిప్పాపూర్,అంజనినగర్,లలోబీజేపీ28వార్డులలోఅభ్యర్థులనుగెలిపించాలిఅనిఅన్నారు.రాష్ట్రప్రభుత్వం,గెలిచిఇన్నిరోజులుఅయినచేసిందిశన్యంఅన్నారు.కేంద్రంప్రభుత్వపంపేనిధులనువాడుకొనికేంద్రంఏమిఇవ్వలేదు అని చెప్పుచున్నారు... రైతుబందు, క్రమం తప్పకుండా రైతు ఖాతాలోకి వేస్తున్నాం. వేములవాడ రాజన్న ఆలయం అభివృద్ధి పేరు చెప్పి, మిగతా ప్రాంతలను నిర్లక్ష్యం చేస్తున్నారు. బీ.ఆర్. ఎస్,, హయాంలో ప్రజల రక్తన్ని పీల్చరని, రాష్ట్రము ను అప్పుల, కుప్ప చేసారు అన్నారు. రాష్ట్రములోఅభివృద్ధిపనులుకు,ఖజానా లో రూపాయి నిధులు కూడా లేవుఅన్నారు. బీజేపీ అభ్యర్థులు ను గెలిపించండి, నేను బాధ్యత తీసుకొని, వేములవాడ ను అభివృద్ధి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్నికలు ఇంచార్జి, పెద్దిరెడ్డి,వేములవాడకాంస్టెన్సీఇంచార్జి,వికాస్‌బాబు,మాజీజిల్లాఅధ్యక్షులు,ప్రతాప.రామక్రిష్ణ,బీజేపీకౌన్సిలర్‌అభ్యర్థులు,బీజేపీనాయకులు,బీజేపీఅభిమానులు, ప్రజలు పాలుగోన్నారు.

# మేయర్ పీఠం అప్పగించండి- కేంద్రం నుండి నిధులు తెప్పిస్తా

## ధనవంతులు కావాలా గుణవంతులు కావాలా-కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 4( ప్రజాజ్యోతి):**
కరీంనగర్ మేయర్ పీఠాన్ని బీజేపీకి అప్పగిస్తే వరదల్లా కేంద్ర నిధులు తీసుకొచ్చే పూర్తి బాధ్యత తనదేనని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ లేదా బీఆర్ఎస్ పార్టీలను గెలిపిస్తే అభివృద్ధి కాదు, పన్నుల మోత తప్పదని హెచ్చరించారు. కరీంనగర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఘాటు వ్యాఖ్యలతో ప్రత్యర్థి పార్టీలపై విరుచుకుపడ్డారు.బుధవారం సాయంత్రం రాంనగర్ సత్యనారాయణ స్వామి ఆలయం వద్ద 46, 47 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు అఖిల్ గౌడ్, గాజె రమా శివరాం తరపున ప్రచారం నిర్వహించారు. అనంతరం కమాన్ చౌరస్తాలో జరిగిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో 38, 56, 57 డివిజన్ల అభ్యర్థులు దేవసాని సరస్వతి, తాటి ప్రభావతి, కొలిపాక రమ్యశ్రీలకు మద్దతుగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి జె. సంగప్ప, సీనియర్ నాయకులు నల్లాల ఓదేలు, ప్రమోద్ రావు, యువ క్రాంతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.బండి సంజయ్ మాట్లాడుతూ, “బీజేపీ అభ్యర్థులు గుణవంతులు. ప్రజల సమస్యల కోసం పోరాడి జైలుకు వెళ్లినవాళ్లు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం కబ్జాలు చేసి, దోపిడీలు చేసి జైలుకు వెళ్లినవాళ్లు. బోత్ ఆర్ నాట్ సేమ్” అని అన్నారు. ఈ ఎన్నికలు ధనవంతులకు, గుణవంతులకు మధ్య జరుగుతున్న పోరాటమని వ్యాఖ్యానించారు.కరీంనగర్ నగరంలో జరిగిన అభివృద్ధి పనులన్నీ కేంద్ర నిధులతోనే సాధ్యమయ్యాయని ఆయన వివరించారు. రాంనగర్ నుంచి సంతోష్ నగర్, పారమిత స్కూల్, జ్యోతి నగర్, భాగ్యనగర్ ప్రాంతాల రోడ్లు, హైమాస్ట్ లైట్లు స్మార్ట్ సిటీ నిధులతోనే నిర్మించామని తెలిపారు. టెలిఫోన్ క్వార్టర్స్ రోడ్డు, ఎల్ఎండి బైపాస్ రోడ్డును రూ.30 కోట్ల కేంద్ర నిధులతో ఆధునీకరించామని చెప్పారు. జాతీయ రహదారి కనెక్టింగ్ రోడ్లపై సెంట్రల్ లైటింగ్, సిగ్నలింగ్ వ్యవస్థలు కూడా కేంద్ర నిధులతోనే ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.అమృత్--1 పథకం ద్వారా కేంద్రం ఇచ్చిన రూ.132 కోట్లతో మార్క్ ఫెడ్ వద్ద కొత్త




రిజర్వాయర్ నిర్మించామని తెలిపారు. గతంలో రోజూ తాగునీరు వచ్చేదని, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ఇప్పుడు రోజు విడిచి రోజు మాత్రమే నీళ్లు వస్తున్నాయని విమర్శించారు. మేయర్ పీఠం బీజేపీకి అప్పగిస్తే ప్రతిరోజూ తాగునీటి సరఫరా అందిస్తామని హామీ ఇచ్చారు.అంబేద్కర్ స్టేడియాన్ని మోదీ ప్రభుత్వం ఇచ్చిన రూ.26 కోట్లతో ఆధునీకరించామని, మోడ్రన్ షాపింగ్ కాంప్లెక్స్, పిల్లల కోసం బాస్కెట్‌బాల్ కోర్టు, స్కేటింగ్ మైదానం, వాకింగ్ ట్రాక్, ఇండోర్ స్టేడియం అభివృద్ధి చేశామని గుర్తు చేశారు. కమాన్ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ, రాజీవ్ రహదారి నుంచి గోదావరిఖని బైపాస్ వరకు సెంట్రల్ లైటింగ్ కూడా కేంద్ర నిధులతోనే ఏర్పాటు చేశామని తెలిపారు.బీఆర్ఎస్‌ను “భూ రాక్షసుల సమితి”గా అభివర్ణించిన బండి సంజయ్, పదేళ్ల పాలనలో ప్రజలను జలగల్లా పీల్చుకుతిన్నారని ఆరోపించారు..కాంగ్రెస్ గెలిస్తే ఇంటి పన్నులు, నల్లా బిల్లులు పెంచుతారని, బీజేపీ గెలిస్తే ఒక్క రూపాయి పన్ను పెంచకుండా కేంద్ర నిధులతోనే అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ధనవంతులను గెలిపిస్తే మీ పనుల కోసం వాళ్ల ఇండ్ల చుట్టూ తిరగాల్సి వస్తుంది. గుణవంతులను గెలిపిస్తే వాళ్లు ఎప్పుడూ మీ వెంట ఉంటారు” అని ప్రజలను ఉద్దేశించి అన్నారు. అభివృద్ధి మధ్యలో ఆగకూడదంటే, కరీంనగర్ భవిష్యత్తు బాగుండాలంటే బీజేపీని గెలిపించాలని బండి సంజయ్ పిలుపునిచ్చారు.

# వేములవాడ పట్టణంలోని భగవంతరావు నగర్లోమున్సిపల్ ఎన్నికల ప్రచారం



**వేములవాడ ఫిబ్రవరి, 4: ప్రజాజ్యోతి:**
ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వవిప్,వేములవాడఎమ్మెల్యే అదిశ్రీనివాస్26 వార్డులో కాంగ్రెస్పార్టీకార్యాలయశీప్రారంభించిన విప్ 26 వార్డు అభ్యర్థిగా సిర్రం శిరీష ప్రసాద్ ను, 27 వార్డు అభ్యర్థిగా బుట్టి లావణ్య రమేష్ నుభారీమెజారిటీతోగెలిపించాలి. గతపదేళ్లలోవేములవాడఅభివృద్ధిలోవెనకబడిపోయింది.కాంగ్రెస్ ప్రభుత్వంవచ్చాకరాజన్న ఆలయం, వేములవాడ పట్టణం అభివృద్ధిచెందుతుంది.అధికారంలోలేనివారికిఓటువేస్తేఅదిబూడిద లోవేసినట్టే..కొందరుకేంద్రంలోఅధికారంలోఉన్నామంటున్నారు.కే ంద్రంలోఅధికారంలోఉండిపదిసంవత్సరాలువేములవాడపట్టణా నికిఏంచేశారు.రాజన్నఆలయానికిఒక్కరూపాయికూడాతీసుకురా లేకపోయారు12సంవత్సరాలుకేంద్రంలోఅధికారంలోఉండిచిల్లిగ వ్వవేములవాడ పట్టణానికి తేనివారు.నేడు వచ్చి వరదల నిధులు తెస్తానుఅనడంహాస్యాస్పదం..రాజన్నఆలయం1000సంవత్సరాల లోపుఉండేవిధంగాఅభివృద్ధిచేస్తున్నాము..ఇప్పటికేమహామండపం లోరాఫ్టింగ్పనులుశిరవేగంగాజరుగుతున్నాయి.ఆగమ శాస్త్రం ప్రకారం రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం.రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలో ఉంది, నేను మీ బిడ్డగా ఎమ్మెల్యే గా, ప్రభుత్వ విప్ గా ఉన్నాను..నాకుచేయితిరిగేవాళ్ళనుమున్సిపల్ లో కౌన్సిలర్ గా గెలిపిస్తే పట్టణం మరింత అభివృద్ధి చెందుతుంది.ఎన్నికల రాగానే కొందరు వస్తారుకల్లిబొల్లిమాటలు చెబుతారు, ఎవరు నమ్మవద్దు, మాకు అభివృద్ధి ముఖ్యం అని చెప్పాలి.బీజేపీ,బిఆర్ఎస్పార్టీలుకేంద్రంలో, రాష్టంలో అధికారం ఉండి కూడా రాజన్నఆలయంఅభివృద్ధిచేయలేదు,మేము రాజన్న ఆలయం ను అభివృద్ధిచేస్తుంటేఓర్వలేకపోతున్నారు, మిగతా పార్టీ లు గెలిస్తే ఏం చేస్తారు...12 ఏళ్ల అధికారం ఉండి కూడా బీజేపీ సర్కార్ వేములవాడ కి ఒక్క రూపాయి ఇవ్వలేదు.ఎంపీ ఎన్నికల్లోజూబ్లీ హిల్స్ లో ఉప ఎన్నికల్లో,సర్పంచ్ఎన్నికల్లో, బి ఆర్ ఎస్, బీజేపీ కి గట్టి బుద్ధి చెప్పారు.మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపించి బీజేపీ, బిఆర్ఎస్ వాళ్ళకి గట్టి బుద్ధి చెప్పాలి..మీరుకాంగ్రెస్అభ్యర్థులను గెలిపిస్తే నేను పట్టణం ను వార్డులను అభివృద్ధి చేస్తానుఅని అన్నారు.

# ఉపాధి హామీ పనులు ప్రారంభం



**కొనరావుపేట: ఫిబ్రవరి.04(ప్రజా జ్యోతి):**
కొనరావుపేట మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఎస్ టి పనులను సర్పంచ్ మస్కూరి కాశీరాం, బుధవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందని అన్నారు వ్యవసాయ పనులు లేకపోవడం కూలీలు ఇంటి వద్ద ఉండకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం హర్షనీయమన్నారు ఇక్కడ ఉపసర్పంచ్ జింక రేవతి, వార్డు సభ్యులు జింక వెంకటి, చింతల పరశురాములు, బోయిన జ్యోతి, ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

# ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు

## కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి

**కరీంనగర్ క్రైం,ఫిబ్రవరి 04,ప్రజాజ్యోతి:**అనుమతులు లేకుండా



అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం నగునూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాల వద్ద ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రావానాకు పాల్పడుతున్న ట్రాక్టర్ ను,ఇసుక తరలిస్తున్న నగునూరు గ్రామానికి చెందిన సూర రాజయ్యను పట్టుకున్నట్లు సిఐ తెలిపారు,అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న వారిపై పోలీస్ శాఖ నిఘా ఎప్పటికీ ఉంటుందని ఇప్పటికైనా వారు తమ పద్ధతులు మార్చుకోవాలని లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# ప్రజాస్వామ్యానికే అవమానం

## మండల పరిషత్ కార్యాలయం ముందు సర్పంచుల నిరసన

**కోనరావుపేట: ఫిబ్రవరి.04(ప్రజా జ్యోతి):**
మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు గ్రామాల్లో నెలకొన్న తక్షణ సమస్యలను ఎంపిడిఓ స్నిగ్ధ, దృష్టికి తీసుకెళ్లేందుకు మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లగా, ఎంపిడిఓ తన ఛాంబర్‌లోకి అనుమతి ఇవ్వకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల లోపాలు, ప్రజల ఇబ్బందులపై చర్చించేందుకు వచ్చిన ప్రజాప్రతినిధులను కలవకుండా నిరాకరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సర్పంచులు మండిపడ్డారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులకు కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం దురదృష్టకరమని వారు విమర్శించారు.ఈ క్రమంలో ఎంపిడిఓ తీరును నిరసిస్తూ సర్పంచులు కార్యాలయం ముందు నిరసన చేపట్టారు. వెంటనే గ్రామాల్లో సమస్యలపై స్పందించి , గ్రామాల అభివృద్ధికి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.ఇక్కడ సర్పంచులు పన్నాల లక్ష్మారెడ్డి ,షేక్ యాస్మిన్ పాషా,కొల స్వాతి,జిన్నా అనూష,మల్యాల స్వామి,కమ్మరి స్వప్న, వంకాయల గౌతమి ఉన్నారు.



# శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో వైభవంగా ‘వసంతోత్సవ



**బీర్ పూర్, ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం ఆలయంలో వసంతోత్సవ వేడుకను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారికి ఉపశమనం కలిగించేందుకు వివిధ రకాల పంచామృతాలతో అభిషేకించి, విశేష పూజలు నిర్వహించినట్లు ఆలయ ఈఓ సంకుటాల శ్రీనివాస్, అర్చకులు తెలిపారు. ఈ వేడుకలో ఆలయ రేనవేషన్ పునరుద్ధరణ కమిటీ చైర్మన్ చీర్నేని శ్రీనివాస్ , సభ్యులు యశోద రమేష్, చల్లా లక్ష్మణ్, ద్యావనపెల్లి జగన్మోహన్, చెక్కపల్లి సత్యం, ఎనగంటి సతీష్, సత్యనారాయణ, మరియు చెన్న గంగాధర్ పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణల మధ్య అర్చకులు వొద్దిపర్తి సంతోష్ కుమారచార్యులు, చిన్న సంతోషాచార్యులు, మరియు మధు కుమార్ ఆచార్యులు పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ యు. రఘు, ఆలయ సిబ్బందితో పాటు బీర్ పూర్ సర్పంచ్ ఏలమట్ల. హరీష్, ఉప సర్పంచ్ ఎనగంటి. జితేందర్ మరియు భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. **నేడు వేద సదస్సు:** బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు సాయంత్రం 7 గంటలకు ప్రత్యేక వేద సదస్సును నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు వేద మంత్రోచ్చారణలతో స్వామివారిని అర్చించనున్నారు.

# గ్రామంలో మౌలిక వసతుల కల్పనే ప్రాధాన్యం

### గ్రామ సభలో పలు అంశాల చర్చలో సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి



**ఎండపల్లి,ఫిబ్రవరి 4,(ప్రజా జ్యోతి):** ఎండపల్లిలో మౌలిక వసతుల కల్పనే మొదటి ప్రాధాన్యమని గ్రామ సభలో పలు అంశాల చర్చ సందర్భంగా ఎండపల్లి గ్రామ సర్పంచ్ మారం సునీత జలంధర్ రెడ్డి,తెలిపారు,గ్రామాభివృద్ధిపై ఎండపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీలో గ్రామ కార్యదర్శి ఆధ్వర్యంలో, గ్రామ సర్పంచ్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు సమస్యల పరిష్కారంపై గ్రామ ప్రజలతో విస్తృతంగా చర్చించారు. మండల కేంద్రాన్ని మరింత మెరుగుపరిచేలా గ్రామ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ముందుకు సాగాలని సభలో నిర్ణయించారు.కాగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని గ్రామ సభలో అంబేద్కర్ సంఘ నాయకులు వినతి పత్రం అందించారు,దీనికి సానుకూలంగా స్పందించిన పంచాయతీ పాలకవర్గం త్వరలో చర్యలు చేపడతామని తెలిపారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారం సునీత రెడ్డి,గ్రామ కార్యదర్శి ప్రభాకర్,వార్డు సభ్యులు,పలు శాఖల అధికారులు,మాజీ ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు,గ్రామస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రంగదాముని పల్లిలో ఆధ్యాత్మిక శోభ

### రంగనాయక స్వామి ఆలయ నూతన కమిటీ ఏకగ్రీవం-చైర్మన్‌గా గడ్డం తిరుపతి రెడ్డి ఎన్నిక



**గొల్లపెల్లి ఫిబ్రవరి 04 (ప్రజాజ్యోతి):** జగిత్యాల జిల్లాగొల్లపెల్లి మండలంలోని రంగదామునిపల్లి గ్రామంలో వెలసిన శ్రీ రంగనాయక స్వామి దేవస్థాన నూతన పాలక మండలిని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గ్రామ సర్పంచ్ జెల్లా అఖిల అనిల్ కుమార్ ఉప సర్పంచ్ ఎనగందుల శ్రీను వాస్ సమక్షంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈ ఎన్నిక నిర్వహించారు చైర్మన్ గడ్డం తిరుపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి కాసారపు సతీష్ గౌడ్ క్యాషియర్ పెద్దూరు సంతోష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్స్ భోగ ప్రశాంత్ పెద్దూరీ కుమారస్వామి, రాగల్ల శ్రీనివాస్, కనపర్తి భాస్కరాచారి జెల్లా ధర్మరాజు సహాయ కార్యదర్శులు ఈర్తి బక్కయ్య వేములవాడ శ్రీనివాస్ ఎలుక తిరుపతి నడిమెట్ల ప్రమోద్ గడ్డం రాజిరెడ్డి దాసరి రాజమల్లు ఎన్నుకున్నారు ఆలయ అభివృద్ధికి ధార్మిక కార్యక్రమాల నిర్వహణకు శాయశక్తులా కృషి చేస్తామని పేర్కొన్నారు ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు గుంటూకుల మహేందర్ గోండ రాజిరెడ్డి నాలువాల పోషమల్లు గడ్డం తిరుపతి రెడ్డి రాగళ్ళ రాములు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థి



**కొడిమ్యాల,ఫిబ్రవరి 04,(ప్రజాజ్యోతి):** మండలంలోని మోడల్ స్కూల్‌కు చెందిన 9వ తరగతి విద్యార్థి శివ సాత్విక్ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యాడు. కరీంనగర్ జిల్లా నగునూరులో ఫిబ్రవరి 1న నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సబ్ జూనియర్ వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చి ఈ నెల 6 నుంచి 8 వరకు నిజామాబాద్ జిల్లా కమ్మరిపల్లిలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాడు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రిన్సిపాల్ లావణ్య,ఫిజికల్ డైరెక్టర్ అనూప్ రెడ్డి,ఉపాధ్యాయులు

# మున్సిపల్ ఎన్నికల అభ్యర్థులకు అవగాహన సమావేశం



**చొప్పదండి ,ఫిబ్రవరి 4 (ప్రజా జ్యోతి):** చొప్పదండి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆధ్వర్యంలో బుధవారం ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు అవగాహన సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఎన్నికల పరిశీలకులు, హైదరాబాద్ అదనపు కలెక్టర్ జితేందర్ రెడ్డి, ఎన్నికల వ్యయ పరిశీలకులు, జిల్లా ఆడిట్ అధికారి ఎం. మనోహర్ హాజరయ్యారు. మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థులకు ఎన్నికల ఖర్చుల గురించి అవగాహన కల్పించారు. అభ్యర్థులు పాటించవలసిన సూచనలకు సంబంధించిన పుస్తకాలను అందించారు.

# నేను బిఆర్ఎస్ ఎమ్మెల్యేనే

### మొన్నటి వరకు5వేలుపార్టీ పండ్ కూడా ఇచ్చాను

### జగిత్యాల అభివృద్దే నా ఆరాటం-అందుకే కాంగ్రెస్ తో కలిసి పనిచేస్తున్న- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్




**జగిత్యాల ప్రతినిధి,ఫిబ్రవరి3, ప్రజా జ్యోతి ,**జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అనర్హత పిటిషన్ స్పీకర్ గక్లీన్ చీట్ ఇవ్వడంతో,జగిత్యాల జిల్లా కేంద్రంలో మోతే రోడ్డు పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నేను కాంగ్రెస్ ప్రభుత్వం తో కలిసి పనిచేస్తూ జగిత్యాల అభివృద్ధి కి కృషి చేస్తున్నా,నియోజకవర్గం లో గత ప్రభుత్వం లో 2023 లో మొదలు పెట్టి తర్వాత పూర్తి చేసిన పనులకు పెండింగ్ బకాయిలు ప్రజా ప్రతినిధులు , కాంట్రాక్టర్ లకు చెల్లించడం జరిగిందని,జగిత్యాల పట్టణం లో ఎక్కడా చూసిన అభివృద్ధి పనులు జరుగుతున్నాయని,సొంత లాభం కాదు పట్టణ అభివృద్ధి కోసం,టెండర్ల కోసం కాదని, సీసీ రోడ్డు డ్రైనేజీ పనులు టెండర్ వేసిన వారు జీవన్ రెడ్డి అనుచరులు అని అందరికీ తెలుసు,కానీ పట్టణ అభివృద్ధి నాకు ముఖ్యం కాంట్రాక్టర్ ల గురించి ఆలోచన నాకు అవసరం లేదు.కాంగ్రెస్ లో కలిసి పనిచేస్తూ, గత ప్రభుత్వాన్ని ఎన్నడు విమర్శించలేదు,గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి రుణం తీర్చుకుంట,ప్రజలప్రేమతో నా గెలుపు సాధ్యంఅయిందని,ప్రభుత్వంలో కలిసి పని చేయని నియోజకవర్గాలకు నిధులు మంజూరు కాలేదనీ జగిత్యాల అభివృద్ధి నా లక్ష్యం అన్నారు.యావర్ రోడ్డు విస్తరణ విషయంలో పెట్రోల్ బంక్ విషయంలో నాపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని,2021 లో యావర్ రోడ్డును 100 ఫీట్ ల రోడ్డు గా చేసి జోన్ల మార్పు చేయటం జరిగింది ,ప్రజా ప్రతినిధులు భవిష్యత్ తరాల కోసం ఆలోచన చేయాలి,యావర్ రోడ్డు వెడల్పు కు కట్టుబడి ఉన్నామనిముఖ్యమంత్రి హామీ ఇచ్చారు,కాంగ్రెస్ పార్టీ కి అనుకూలంగా ఉన్న అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి సాధ్యం అని ప్రజలు ఆలోచన చేయాలని కోరారు.నేను బి అర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అనిప్రభుత్వం తో కలిసి పని చేస్తున్నా అన్నారు. ముఖ్యమంత్రి నిధుల కోసం కలిస్తే బి అర్ ఎస్ పార్టీ వాళ్ళు నానా హైరానా చేసి నా ఇల్లు హాస్పిటల్ పై దాడి చేశారు కనీసం వివరణ కూడా కోరలేదు.అనర్హత కు స్పీకర్ దగ్గర పిటిషన్ వేశారని అన్నారు.బి అర్ ఎస్ పార్టీ కి మొన్నటి వరకు నెలకు 5వేల పార్టీ ఫండ్ కూడా ఇచ్చాను,నన్ను ఎన్ని విమర్శించినా,రాష్ట్రబి అర్ ఎస్ అధిష్టానాన్ని ఎన్నడూవిమర్శించలేదు,నా ఆరాటం, పోరాటం జగిత్యాల అభివృద్ధి కోసమే , ప్రభుత్వం తో కలిసిపనిచేస్తా...మున్సిపల్ ఎన్నికల్లో ప్రభుత్వం తో కలిసి పని చేసే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తా అని అన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి - కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఆదరణ

**నరేశ్ కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం**

**బుగ్గారం ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామానికి చెందిన జంగం నరేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో, బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేముల సుభాష్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి తక్షణ సహాయంగా రూ.5,000 నగదు అందజేశారు. ఈ సందర్భంగా వేముల సుభాష్ మాట్లాడుతూ, నరేశ్ కుటుంబ పరిస్థితిని మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వం తరఫున కూడా అన్ని విధాలుగా సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిన్నాపూర్ సర్పంచ్ గట్టు శారద గంగారాం, మాజీ సింగిల్ విండో చైర్మన్ కర్ర విక్రమ్ రెడ్డి, వార్డు సభ్యులు



బుర్ర రమేష్, గజ్జెల జనార్దన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 3డీ ప్రింటింగ్ వర్క్‌షాప్

**కొడిమ్యాల,ఫిబ్రవరి 04,(ప్రజాజ్యోతి):**
మండలంలోని నాచుపల్లి జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాలలో 3డీ ప్రింటింగ్,అడిటివ్ మాన్యుఫ్యాక్చరింగ్‌పై ఒక రోజు హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్ నిర్వహించారు. జేఎన్టీయూహెచ్ టిబిఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఈఓ మిస్టర్ రాకేష్ 3డీ ప్రింటింగ్ ప్రాముఖ్యత,పరిశ్రమల్లో దాని వినియోగం,భవిష్యత్ అవకాశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. బీటెక్ ఎంఈ,ఈఈఈ విద్యార్థులు పాల్గొని ప్రాక్టికల్స్‌లో 3డీ మోడళ్లను తయారు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌డా.నర్సింహ,వైస్‌ప్రిన్సిపాల్‌డా.శ్రీనివాస్



,విభాగాధిపతులు,అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇక సమరమే...

**ఉమ్మడి కరీంనగర్‌లో బీజేపీ దూకుడు**

**బండి సంజయ్ ప్రచారంతో అభ్యర్థుల్లో పెరిగిన ఉత్సాహం**





**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 4( ప్రజాజ్యోతి)**
ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల సమరం తారాస్థాయికి చేరింది. అన్ని పార్టీలు ప్రచారాన్ని ఉద్ధృతం చేసినప్పటికీ, ప్రస్తుతం రాజకీయ వాతావరణాన్ని పూర్తిగా మార్చేసింది మాత్రం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దూకుడు వ్యూహమేనని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ముఖ్యంగా కరీంనగర్ కేంద్రంగా బీజేపీ ప్రచార జోరు రోజురోజుకూ పెరుగుతోంది. ఈ ఎన్నికల్లో బండి సంజయ్ స్పష్టమైన టార్గెట్‌తో ముందుకెళు తున్నారు. కరీంనగర్, సిరిసిల్ల వేములవాడ జమ్మికుంట పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇటు రాష్ట్ర ప్రభుత్వం పై మాటల యుద్ధం చేస్తూనే కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రజలకు, వివరిస్తున్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి ని వివరిస్తున్నారు. మున్సిపాలిటీలను బీజేపీ ఖాతాలో వేసుకోవడమే లక్ష్యంగా వివిధ ప్రాంతాల్లో తన ప్రచార శైలిని మార్చుతున్నారు. ప్రతి పట్టణంలో స్థానిక సమస్యలు, ప్రజల అసంతృప్తిని ఆధారంగా చేసుకుని ప్రసంగాలు, స్ట్రీట్ కార్నర్ మీటింగ్స్, కార్యకర్తల సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రతి వార్డులో బీజేపీ బలం, ప్రత్యర్థి పార్టీల స్థితి, ప్రజాభిప్రాయం వంటి అంశాలపై ఫీడ్‌బ్యాక్ తెప్పించుకుంటూ వ్యూహం మార్చుకుంటున్నారు. ఎక్కడ బలం ఉందో అక్కడ దూకుడు పెంచడం, ఎక్కడ లోపం ఉందో అక్కడ స్థానిక నాయకత్వాన్ని రంగంలోకి దింపడం బండి స్టైల్‌గా మారింది. బండి సంజయ్ ప్రచారంలో ప్రధాన ఆయుధం కేంద్రం నిధులు ఇస్తోంది... రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటోంది" అనే వాదన ప్రజలకు స్పష్టంగా వివరిస్తున్నారు. గతంలో కరీంనగర్ కార్పొరేషన్ లో 13 సీట్లు గెలుచుకున్న బి జె పి ఈ సారి మేయర్ పీఠాన్ని కైవసం చేసుకోవాలని బండి సంజయ్ వ్యూహన్ని రచిస్తున్నారు. రోజు స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లు పెడుతున్నారు. కె టి ఆర్ నియోజకవర్గ మైన సిరిసిల్ల కె టి ఆర్ పై విమర్శల వర్షం కురిపించారు. కేంద్ర పథకాలు, ఆర్థిక సంఘాల నిధులు, అమృత్, స్వనిధి వంటి స్కీమ్ ల ను ప్రజలకు గుర్తు చేస్తూ, కాంగ్రెస్-- బీఆర్ఎస్ పాలనలో మున్సిపాలిటీలకు జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతున్నారు. ఇది ముఖ్యంగా పట్టణ ఓటర్లలో ప్రభావం చూపుతోందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. బండి సంజయ్ స్వయంగా రంగంలోకి దిగడంతో బీజేపీ అభ్యర్థులు, కార్యకర్తల్లో ఉత్సాహం రెట్టింపు అయింది. ఏది ఏమైనా కేంద్ర మంత్రి బండి సంజయ్ పోరాటం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మున్సిపల్ చైర్మన్ పీఠాలను, కరీంనగర్ మేయర్ పీఠా న్ని బి జె పి కైవసం చేసుకుంటుందో వేచి చూడాల్సిందే.

# సైబర్ నేరాలపై అక్షరాస్యత అవగాహనా సాధస్సు



**గొల్లపెల్లి ఫిబ్రవరి 4 (ప్రజాజ్యోతి):**
జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల్ నందిపల్లి గ్రామంలో బుధవారం తెలంగాణా గ్రామీణ బ్యాంకు లక్ష్మిపూర్ శాఖ వారి ఆధ్వర్యంలో సాయంత్రం గ్రామ పంచాయతీ ఆవరణలో ఆర్థిక అక్షరశ్యత అవగాహన సదస్సు కార్యక్రమం బ్యాంకు మేనేజర్ నిర్వహించారు గ్రామస్థులకు బ్యాంక్ ఉత్పత్తులు సేవలు నాణ్యమైన ఆర్థిక లేవాదేవిలాగురించి అలవాట్లు మరియు ఆన్‌లైన్ ప్రపంచంలో పెరిగిన సైబర్ నేరాలపై సమగ్రంగా కల జాతర బృందం తో వివరించారు ఈకార్యక్రమం లో బ్యాంకు మేనేజర్ హరికృష్ణ గ్రామ సర్పంచ్ ఈర్నాల విజయ రాజేశ్వర్ రాజు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్**



**కథలాపూర్, ఫిబ్రవరి 4(ప్రజాజ్యోతి):**
క్రమశిక్షణతో చదివి పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్ గౌడ్ అన్నారు. మండలంలోని అంబారిపేట జడ్పీ పాఠశాలలో పదోతరగతి విద్యార్థులకు బుధవారం ప్యాడ్స్, పెన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్న ప్రోత్సాహమే విద్యార్థుల్లో పెద్ద ఉత్సాహాన్ని నింపుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై పూర్తి దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్ రావు, గ్రామ సర్పంచ్ లక్ష్మీ గంగరాజం, ఉప సర్పంచ్ సత్యం, జవాజి ఆది రెడ్డి తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం

**సర్పంచ్ జినుకల కనకమల్లు.**

**చెన్నారావుపేట ఫిబ్రవరి 04 (ప్రజా జ్యోతి):**
గ్రామాల సమగ్ర అభివృద్ధి ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమనిఎల్లాయిగూడెం గ్రామ సర్పంచ్ జినుకల కనకమల్లు అన్నారు. బుధవారం మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన పాడి పశువుల గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గ్రామానికి పశువైద్య ఆరోగ్య కేంద్రాన్ని మంజూరు చేసిన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి, మండల పశువైద్యాధికారి జాటోతు మాంజిలాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ పశువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎస్ కె రషీద్, గోపాలమిత్ర సూపర్వైజర్ జహంగీర్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు భాషబోయిన రమేష్, వార్డు సభ్యులు ఎదురబోయిన భద్రయ్య, మాజీ ఎంపీటీసీ భాషబోయిన వెంకన్న జిల్లా యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ రూపిక శ్రావణ్ కుమార్, గోపాలమిత్ర సభ్యులు అబ్బపురి రమేష్, మల్టీపర్పస్ సిబ్బంది మంచోజు వెంకన్న, నగరబోయిన బిక్షపతి, మంద సదానందం, గ్రామ రైతులు మరియు పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.